నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
బుధవారం
03 ; సెప్టెంబర్ ; 2025

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన పసుపులేటి భార్గవ్

**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి:** పెదవేగి మండలం కవ్వగుంట గ్రామానికి చెందిన జనసేన నాయకులు దెందులూరు నియోజకవర్గం ఏ ఎం సి డైరెక్టర్ పసుపులేటి భార్గవ్ ,బెజవాడ శివ వారి టీం తో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ఉదయకాలం నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం రాట్నాలకుంట అమ్మవారి ఆలయంలో పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పెదవేగి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం వంగూరులోని గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు భోజన ఏర్పాట్లను చేశారు. అన్ని దానాల్లో కల్లా రక్తదానం గొప్పదని సుమారు 50 మందితో కలసి ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో గల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సంస్థ ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యగా అతిథిగా విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పసుపులేటి భార్గవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. రక్తదానం చేసిన వారందరితో కలిసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ తో పాటు గంటసాల వెంకటలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామ సీత, ఉప్పలపాటి రాంప్రసాద్, లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, శెట్టిపల్లి సందీప్, కే రవితేజ, సిహెచ్ అనిల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి. :** జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు బొక్కేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ కు దెందులూరు మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు),మోతుకూరి నాని బాబు, గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు , పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్లను పంపిణీ చేసిన జనసేన నాయకుడు బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు, గాలాయగూడెం సహకార సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు దొరేపల్లి రమేష్, గ్రామ టిడిపి అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ప్యాడ్లను అందించారు. పవన్ కళ్యాణ్ కు జనసేన పార్టీతోపాటు కూటమి సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## యూరియా నిల్వలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబిద్ బాషా



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :**యూరియా నిలువల పై ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబిద్ భాషా హాలో సాకార సంఘం బ్యాంకు కార్యాలయంలో ఉన్న యూరియా నిల్వలను వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు తో కలిసి పరిశీలించారు. జోగన్న పాలెం సాగర సంఘం బ్యాంకు కార్యాలయ గోడౌను లో ఉన్న యూరియాను పరిశీలించారు. ఆయన వెంట పలువురు వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

## గాలయగూడెంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :**గాలయగూడెం గ్రామపంచాయతీ పరిధిలో టిడిపి కూటమి ప్రభుత్వం అందించిన స్మార్ట్ నూతన రేషన్ కార్డులను గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, గాలాయి గూడెం సహకార బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానందరాజు, టిడిపి సీనియర్ నాయకులు వెన్నమనేని రాజా, తెలుగు యువత అధ్యక్షుడు దోరేపల్లి రమేష్, నాయి బ్రాహ్మణ సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండాలతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ మండూరి బుజ్జి గోపాల్, పూజారి రాజశేఖర్, పూజారి రామచంద్రరావు ఠాగూర్, పూజారి దుర్గారావు వీరంకి రామకృష్ణ, టిడిపి నాయకులు జనసేన భాజపా నాయకులు కార్యకర్తలు లతో కలిసి రేషన్ కార్డులను అందజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు టిడిపి జనసేన భాజపా నాయకులు కలిసి పంపిణీ చేశారు





### పామాయిల్ రైతుల ప్రయోజనాలపై హామీ ఇస్తూ
# ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు కేంద్ర మంత్రి లేఖ

**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :** ఆంధ్ర ప్రదేశ్ రైతుల ప్రయోజనాలు కాపాడుతాం.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర వ్యవసాయ మంత్రి లేఖ. ఫలించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తులు.క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై కస్టమ్ డ్యూటీ తగ్గించవద్దని కోరుతూ కేంద్ర వ్యవసాయ మంత్రికి ఏలూరు ఎంపీ లేఖ స్పందిస్తూ ఎంపీకి స్వయంగా లేఖ రాసిన కేంద్ర వ్యవసాయ మంత్రి.పామాయిల్ ధరల విషయంలో ఏపీ రైతులు నష్టపోకుండా చూస్తామన్న కేంద్ర మంత్రి. హామీ ఇచ్చారని ఎంపీ తెలిపారు.క్రూడ్ పామ్ ఆయిల్ ధరల విషయంలో ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుంటామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. క్రూడ్ పామ్ ఆయిల్ (%జూూ%) దిగుమతులపై కస్టమ్ డ్యూటీ తగ్గించకుండా కొనసాగించాలని, ఆయిల్ పామ్ సాగు మరియు రైతులకు సరైన ధరలు లభించేలా చూడాలని కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ ఏలూరు ఎంపీకి కేంద్ర మంత్రి లేఖ రాశారు. ఈసందర్భంగా లేఖలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ప్రశంసలు కురిపించారు.దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో 2.58 లక్షల హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగు జరుగుతోందనీ, ఇది దేశీయంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచి, స్వావలంబన సాధించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి దోహదం చేస్తుందని కేంద్ర మంత్రి అభినందించారు.రైతులకు సహకారం భవిష్యత్ దృష్టి..కేంద్ర ప్రభుత్వం %చీవీజుూ-ూౌ (చీఫ్‌ఱశీఝశ్రీ వీఱంంఱశీఅ శీఅ జుఁఱఎశ్రీవ ూఱశ్రీం - ూఱశ్రీ ూఝశ్రీఎ%) ద్వారా ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రోగ్రాం కింద విత్తనాలు, నాణ్యమైన మొక్కలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రాసెసింగ్ యూనిట్లు మొదలైన వాటిని అందించి ప్రోత్సహిస్తోందన్నారు. ఈ మిషన్ కింద ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో 73,794 హెక్టార్లు మాత్రమే కవరయ్యాయని, కానీ కేంద్ర ప్రభుత్వ లక్ష్యం 1.12 లక్షల హెక్టార్లని, కాబట్టి ఇంకా విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.కస్టమ్ డ్యూటీ %ం% ఎగుమతి/దిగుమతి..క్రూడ్ పామ్ ఆయిల్ వంటి వస్తువులపై కస్టమ్ డ్యూటీలు సమయానుసారంగా, మంత్రిత్వశాఖల సమీక్షల ఆధారంగా నిర్ణయిస్తామని, ఆ సమయంలో ?రైతుల ప్రయోజనాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కి రాసిన లేఖలో కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. దేశం దిగుమతులపై అధికంగా ఆధారపడకుండా, స్వదేశీ ఉత్పత్తిని పెంచడం ఒక్కటే ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారమని, ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తూ కలిసి పనిచేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.



### అపర భగీరథుడు దివంగనేత
# వైయస్ రాజశేఖర్ రెడ్డి

◆ విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేశారు ◆ అనంతలో మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళి




**అనంతపురం,సెప్టెంబర్ 02 నవభూమి బ్యూరో:** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా అనంతపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. అనంతపురం నగరంలోని రెండో రోడ్డులోవైసీపీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద అనంత వెంకట్రామిరెడ్డి తోపాటు వైసీపీ శ్రేణులు నివాళులు అర్పించారు.అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అనంత వెంకటరామిరెడ్డి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ... ముఖ్య అతిథిగా అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు.తపోవనంలో లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు.నగరంలోని 4వ రోడ్డులో ఉన్న స్పందన ఫౌండేషన్‌లో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో అనంత వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా లక్షలాది మంది హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారు. వైఎస్ఆర్ సీఎం అయ్యాక రైతు రాజ్యం తెచ్చారు. రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావడంలో వైఎస్ కృషి మరువలేనిది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను వైఎస్ రాజశేఖరరెడ్డి తెచ్చారు. విద్య, వైద్యరంగాలకు వైఎస్ రాజశేఖరరెడ్డి పెద్దపీట వేశారు.ఆరోగ్యశ్రీ పథకంతో సామాన్యులకు కూడా కార్పొరేట్ వైద్యం అందింది.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించారు. వైఎస్ హయాంలో తెచ్చిన 104, 108 వాహనాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి.గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగ అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక వ్యవసాయాన్ని పండుగ చేశారు. చివరకు చంద్రబాబు కూడా వైఎస్ బాటలోనే నడవాల్సి వచ్చింది.రాయలసీమకు కృష్ణా జలాల కోసం అనేక పోరాటాలు జరిగాయి. ఎన్టీఆర్, చంద్రబాబు పునాదులకే పరిమితం అయ్యారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవాను పరుగు పెట్టించారు. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన సాగింది. పేద వర్గాల సంక్షేమం కోసం పెద్దపీట వేశాం. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన సంక్షేమ పథకాలను ఆ తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వాలు కూడా నిలిపివేసే పరిస్థితి రాలేదంటే ఆయన తెచ్చిన పథకాలు ఎంత గొప్పవో అర్థం చేసుకోవచ్చు. వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్ ఆశయ సాధన కోసం వెఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుంది.హంద్రీనీవాను నేటి పాలకులు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. 6 లక్షల ఎకరాలకే కాకుండా ఇంకా ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీనికోసం పోరాటాలు చేస్తాం.

## మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డికి ఘననివాళులు

**అనంతపురం సెప్టెంబరు 02 నవభూమి:** మరపురాని మహానేత అపర భగీరథుడు,సంక్షేమ ప్రదాత.. అభివృద్ధి విధాత. డా"వై. యస్. రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో ఆయన విగ్రహానికి వైసీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాప్తాడు మండల కేంద్రంలో వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జనం గుండెల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి రూపం సజీవంగానే ఉంది. చిన్నారి గుండెకు చిల్లుపడితే లక్షలాది రూపాయలు వెచ్చించి నిండు నూరేళ్ల జీవితాన్ని ఇచ్చిన మహానేత.. పండుటాకులకు పెద్ద కొడుకై వారి సంరక్షణ బాధ్యత తీసుకున్న ప్రజల మనిషి.. ప్రపంచమంతా ప్రేమను దక్కించుకున్ననేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైసిపి నేత తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరిగిందని ఇలా ఎన్నో బృహత్తర కరమైన పథకాలు అమలుచేసి పేద ప్రజల హృదయాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి జరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీ చైర్మన్ బుక్కచెర్ల నలపరెడ్డి, అనంతపురం రూరల్ మండలం కన్వీనర్ గోవింద్ రెడ్డి, వైసిపి నాయకులు జడ్పిటిసి చంద్రశేఖర్, శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి నీలకంఠారెడ్డి, మండల కన్వీనర్ సాకే వెంకటేశు, బండి పవన్, తో పాటు మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల,గ్రామ అనుబంధ విభాగాలు అధ్యక్షులు, సభ్యులు వై.యస్.ఆర్.సీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన జడ్పీ చైర్మన్

**అనంతపురం సెప్టెంబర్ 02 నవభూమి:**దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక 2వ రోడ్డు లోని వై.యస్.ఆర్.సి. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అనంతపురము మాజీ శాసన సభ సభ్యులు అనంత వెంకట రామి రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు, అనంతరం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలతో, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి , భౌతికంగా మనకు దూరం ఉన్నా ఆయన చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికి కూడా గుర్తొస్తున్నాయని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు రుణమాఫీ చేశారన్నారు. 104, 108 వాహనాలను ఏర్పాటుచేసి పేద రోగులకు అండగా నిలిచారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ ,నగర పాలక సంస్థ మేయర్ వసీం డిప్యూటి మేయర్లు, దాసరి వాసంతి సాహిత్య, కోగా టం విజయభాస్కర్ రెడ్డి,కార్పొరేటర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దెందులూరులో వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :** పేదలకు ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకురావడంతో పాటు రైతులకు ఉచిత విద్యుత్ ను అందించిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల రాంబాబు, కొలుసు గణపతి, కట్టా ఏసుబాబు, తొత్తడి వేదకుమారి అన్నారు. మంగళవారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా నియోజవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరులో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసీపీ నాయకులు కార్యకర్తలు కలిసి పూలమాలనేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొని ఆడారు. వైసీపీ నాయకులు బళ్ల పండు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పునుకొల్లులో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :** జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని పెదపాడు మండలం పునుకొల్లు ప్రాథమిక పాఠశాలలో జనసేన నాయకులు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఎదుటి వ్యక్తికి సహాయం చేయాలన్న పవన్ కళ్యాణ్ స్ఫూర్తి గా నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేయడం జరిగింది అని తెలిపారు పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల వారికి అనేక సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేశారని ఆస్ఫూర్తితోనే పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పవరంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ పాటేశ్వరరావు



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలుచేసి మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు అందరికీ స్మార్ట్ నూతన రేషన్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముప్పవరం గ్రామం మాజీ సర్పంచ్ కుచ్చేర్ల పాటేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కనికెళ్ల జ్ఞానేష అన్నారు. మంగళవారం దెందులూరు మండలం ముప్పవరం పంచాయతీ పరిధిలోని కంద్రిక నరసింహపురం గండివారిగూడెం ప్రాంతాల్లో ప్రభుత్వం నూతనంగా అందించిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ పాటేశ్వరరావు స్థానిక టిడిపి నేతలతో కలిసి అందజేశారు.

## ఘనంగా ఏఎస్ పేటలో డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు నవభూమి సెప్టెంబర్ 2:**ఏ. ఎస్.పేట మండల కేంద్రంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా ఆద్వర్యంలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఏ. ఎస్.పేట మండల కేంద్రంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా పుణ్యక్షేత్రం ఐన ఏ. ఎస్.పేట దర్గాలో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గా ప్రత్యేక పూజలు నిర్వహించారు . అలాగే సాయి బాబా గూడిలో ప్రత్యేక పూజాలు చేసి తర్వాత బస్టాండ్ సెంటర్ లో 55 కేజీ ల కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు సంబరాలును జనసేన నాయకులు కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల జనసేన సీనియర్ నాయకుడు షేక్ నజీర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి 25 యూనిట్లు రక్తం సేకరించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి స్థానిక ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చదలవాడ హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జనసేనపార్టీ ఏ.ఎస్.పేట మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాష , జన సైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ అభిమానులు సురేష్, షేక్ నజీర్ అహ్మద్, షేక్ షరీఫ్, షేక్ అప్రూవది, షేక్ సుభాని, వెంగబాబు, రసూల్ సర్దార్, భద్రయ్య, షేక్ మస్తాన్వలి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. స్థానికులు జనసేన కార్యకర్తలతో కలసి రక్తదానం చేయడం విశేషం. పవన్ కళ్యాణ్ పట్ల అభిమానులు చూపుతున్న ఆరాధన, సమాజ సేవ పట్ల చూపిన నిబద్ధత ఈ వేడుకల ద్వారా మరోసారి స్పష్టమైంది.



# పోతునూరులో పండూరి దుర్గాప్రసాద్, కోడే సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదానం



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు దెందులూరు నియోజకవర్గం జనసేన నాయకుడు కొఠారు ఆదిశేషులు లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరిగాయి. దెందులూరు నియోజకవర్గం లోని అప్పన్న వీడు, కొవ్వలి దెందులూరు పోతునూరు గాలాయిగూడెం వేగివాడ తదితర గ్రామాల్లో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా భారీకే కట్ చేసి పవన్ కళ్యాణ్ కు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు పోతునూరు గ్రామంలో జనసేన నాయకుడు పండూరి దుర్గాప్రసాద్ కోడే సత్యనారాయణ. నాయకుల ఆధ్వర్యంలో పోతునూరు గ్రామంలో మెడికల్ షాప్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదిశేషు లక్ష్మీ దంపతులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు గ్రామాల్లో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు చీరల పంపిణీ అన్నదానం పండ్లు రొట్టెల పంపిణీ పలు సేవా కార్యక్రమాలను ఆదిశేషు లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బీసెట్టి శివ ,కోడే ఈశ్వర రావు, ఏలూరు శ్రీనివాసరావు, ఉండ్రాజవరం జనసేన నాయకులు అంబల్ల శ్రీనివాసరావు జనసేన నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందింటి సుబ్బయ్య జన్మదిన వేడుకలు



**నెల్లూరు,సెప్టెంబర్ 2,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్లో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పందింటి సుబ్బయ్య జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాదిగ సంఘాల జేఏసీతో పాటు పలువురు దళిత నేతలు,కార్యకర్తలు పందింటి సుబ్బయ్య మాదిగను ఘనంగా సత్కరించి.. అభిమానుల మధ్య కేక్ కట్ చేసి.. పందిటి సుబ్బయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో పాటు దళిత వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి పందింటి సుబ్బన్న చేసిన పోరాటం మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సేవాసమితి అధ్యక్షులు కాకి శ్రీనివాసులు, న్యాయవాది బద్దెపూడి రవీంద్ర,కుడుముల సుబ్బారావు,దేగ రాఘవేంద్ర,పల్లావుల శ్రీనివాసులు,బిజెపి నేత బి. శ్రీనివాసులు, ఆనందరావు,తాటిపర్తి రఘు కువ్వారపు నాగేశ్వరరావు,పల్లాల శ్రీనివాసులు,జేఏసీ నేతలు శేఖర్,పలిగిలి చిన్నయ్య,డేనియల్,రియాజ్, కామయ్య,దాసు,సాల్మన్,ఆములూరు కృష్ణయ్య, సునీత,తదితరులు పాల్గొన్నారు.

## వేగినాటి కోటయ్య సేవలు చిరస్మరనీయం



**యర్రగొండపాలెం నవభూమి:** యర్రగొండపాలెం పట్టణంలో స్వర్గీయ వేగినాటి కోటయ్య వర్ధంతి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ముందుగా వేగినాటి కోటయ్య స్వగృహంలో వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పలకరించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, యన్ టి ఆర్ వద్ద గల వేగినాటి కోటయ్య గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ప్రజలనుద్దేశించి కోటయ్య సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వేగినాటి కోటయ్య కుమారులు వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్ , ఏ యం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న విబిఆర్



**నెల్లూరు,సెప్టెంబర్ 2,(నవభూమి):**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం వేడుకల్లో టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్,టిడిపి రాష్ట్ర నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,జనసేన నేత గనుకుల కిషోర్ తదితరులతో కలిసి వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.మంగళవారం నగరంలోని స్థానిక గో మతి నగర్ ప్రాంతంలో ఉన్న జనసేన కార్యాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి.. పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జరిగిన రక్తదాన శిబిరంలో విజయభాస్కర్ రెడ్డి పాల్గొని రక్తదాతలను అభినందించారు.నేటి యువతకు పవన్ కళ్యాణ్ దిక్సూచిగా నిలుస్తారన్నారు.సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో సేవలందిస్తూ.. అందరి మన్ననలు పొందారన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో పవన్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ప్రతిపక్షంలో ఉన్న మిత్రపక్షంలో ఉన్న తనదైన శైలిలో తప్పులను ఎత్తిచూపుతూ ఆదర్శంగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బార్లీ రైతుల ఖాతాల్లో రూ.22 కోట్లు జమ



**పర్చూరు, సెప్టెంబర్ 2 (నవభూమి):** బర్లీ పొగాకు రైతులకు ఊరట కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తొలి విడతగా రూ.22 కోట్లు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఈ నిర్ణయంతో సంక్షోభంలో ఉన్న బర్లీ రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.పంట చేతికొచ్చాక పొగాకు కంపెనీలు కొనుగోలు చేయడంలో తాత్సారం చేయడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. అలాంటి క్లిష్ట సమయంలో సీఎం చంద్రబాబు రైతులకు అండగా నిలిచి, వెంటనే ఆర్థిక సాయం అందించారని కొనియాడారు.రైతు శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో బాపట్ల, ప్రకాశం, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 46 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి శరవేగంగా కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని పేర్కొన్నారు.రైతు కష్టాల్లో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం రైతు పట్ల ఆయనకు ఉన్న ప్రేమకు నిదర్శనమని ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు.

# పౌరుషానికి ప్రతీక నందమూరి హరికృష్ణ

- ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు, హరికృష్ణ జయంతి వేడుకలు
- సినీ, రాజకీయాల్లో ఒక సంచలనం పవన్ కళ్యాణ్





**అనంతపురం సెప్టెంబర్ 02 నవభూమి:** రాజకీయాల్లో, నిజ జీవితంలో పౌరుషంగా, విలువలతో బ్రతికిన నాయకుడు నందమూరి హరికృష్ణ అని.. సినిమాలు, రాజకీయాల్లో సంచలనానికి కేంద్ర బిందువు పవన్ కళ్యాణ్ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని ఆర్. అండ్.బి అతిథి గృహంలో మాజీ మంత్రి, సినీ నటుడు నందమూరి హరికృష్ణ జయంతి, ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని, టిడిపి రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు పాల్గొన్నారు. ముందుగా హరికృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. జోహార్ హరికృష్ణ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కుమారుడిగా మాత్రమే కాకుండా చైతన్య రథం సారథిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, సినీ నటుడిగా, నిర్మాతగా విభిన్న రంగాల్లో రాణించారన్నారు. హరికృష్ణ పేరు చెబితే పౌరుషం, కోపం గుర్తుకొస్తాయన్నారు. ఆయన బ్రతికినన్ని రోజులు విలువలతోనూ, ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కు తగ్గని నైజంతో ఉన్నారన్నారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిరంజీవి తమ్ముడిగా సినిమాల్లోకి వచ్చినా.. నెంబర్ వన్ స్థానానికి ఎదిగారన్నారు. రాజకీయాల్లో కూడా రాష్ట్ర భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ భాగస్వామ్యంలో ఆయన ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఆయన మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు ఓంకార్ రెడ్డి, దాడి మల్లికార్జున, ముస్తాక్, ఈడిగ నాగభూషణం, నాగార్జున, నెట్టెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ దళిత ఐక్యతపై కుట్ర ఆర్.ఎస్.రత్నాకర్



**అమలాపురం,సెప్టెంబర్ 2, .(నవభూమి ప్రతినిధి):** ఎస్సీ వర్గీకరణ ద్వారా దళిత ఐక్యతను ఛిన్నాభిన్నం చేసే రాజకీయ కుట్ర3 జరుగుతోందని మాల మహానాడు నాయకులు నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్ రత్నాకర్ ఆరోపించారు. అమలాపురం ప్రెస్ క్లబ్ భవన్ లోమంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూఈ వర్గీకరణ దేశవ్యాప్తంగా దళిత సమాజానికి అన్యాయం చేస్తోందని, తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజిక వర్గంపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని విమర్శించారు. మాల మహానాడు నాయకులు తమ ప్రసంగంలో,2 ఎస్సీ వర్గీకరణను మొదట పంజాబ్, హర్యానాలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని, ఆ తర్వాత దీన్ని దేశవ్యాప్తంగా విస్తరించిన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం బాధ్యత వహించిందని ఆరోపించారు. వందలో కేవలం నలుగురికి మాత్రమే ఈ వర్గీకరణ ద్వారా లబ్ధి చేకూరుతోంది. దేశవ్యాప్తంగా ఎస్సీ జాబితాలో ఉన్న 1,108 కులాలకు, తెలుగు2 రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు ఈ ప్రయోజనాలు ఎలా సమానంగా పంచుతారుఅని వారు ప్రశ్నించారు.తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా మాల సామాజిక వర్గంపై ఈ వర్గీకరణ ప్రభావం తీవ్రంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అన్యాయాన్ని సరిదిద్దడంలో విఫలమయ్యారని ఆరోపించారు. చంద్రబాబు మాల సామాజిక వర్గంపై జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోకుండా, కేవలం మాటలతో సరిపెట్టారు. రాజకీయ పార్టీలు మాల సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని దోపిడీ చేస్తున్నాయిఅని వారు విమర్శించారు. మాల సమాజ ప్రతినిధులు మౌనంగా ఉండటం, రాజకీయ పార్టీలకు విధేయత చూపడం వల్ల సమాజానికి నష్టం జరుగుతోందని, రిజర్వేషన్ల ద్వారా లబ్ధి పొందిన మాల ఉద్యోగులు కూడా తమ జాతి పట్ల నిబద్ధత చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మాల సమాజం తమ ఉనికిని కోల్పోతోంది. ఈ గడ్డు పరిస్థితిని ఎదుర్కొనేందుకు శాంతియుత పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఈ పోరాటానికి మద్దతు ఇవ్వాలని దళిత సమాజానికి మాల సమాజానికి పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు కొంకి వెంకట్రావు, నెల్లి సూరిబాబు, గుర్రాల రాంబాబు, యెనుముల సత్తిబాబు, చీకరిమిల్లి కిరణ్ కుమార్, కాశి వీర వెంకట సత్యనారాయణ, గుర్రాలు చిట్టిబాబు, నల్ల ప్రసాద్ బాబు, కుసుమ సునీల్ కుమార్, పోతుల సుందరం, తోట ప్రసాద్, తనికెళ్ల నాని పాల్గొన్నారు.

# మెడికల్ సూపరింటెండెంటుకు ఉద్వాసన..అంతటా హైరానా

**ఆదోని,సెప్టెంబరు2(నవభూమి ప్రతినిధి):** సీఎస్ఐ రాయలసీమ దయాసిస్ జమ్మలమడుగు క్యాంబెల్ హాస్పిటల్ మెడికల్ సూపర్నెంటు డా.అగస్టిన్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తూ బిషప్ ది రైట్ రెవ డా. పి.ఐజక్ వరప్రసాద్ అధ్యక్షతన సమావేశమయిన సెంట్రల్ బోర్డు ఏకగ్రీవ తీర్మానం చేసింది. చివరకు ఆయనకు ఉద్వాసన పలికింది. అత్యంత గోప్యంగా ఉంచిన ఈ విషయం ఎట్టకేలకు బయటకు పొక్కడంతో క్యాంబెల్ హాస్పిటల్‌లో కలకలం..డాక్టర్ అగస్టీన్‌తో పాటు అందరిలో కలవరం మొదలయింది. విషయంలోకి వెళితే.. 125 ఏళ్ల చరిత్ర కలిగిన సీఎస్ఐ రాయలసీమ దయాసిస్ క్యాంబెల్ హాస్పిటల్ 120 పడకల ఆస్పత్రిగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తోంది. మెడికల్ సూపర్నెంటుగా డా.అగస్టీన్‌బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఐతే ఆయన తన ఉన్నతాధికారులపై తిరుగుబాటు చేయడం.. కేసులు బనాయించడం, ఆర్థిక నేరారోపణలు ఎదుర్కోవడం తో పాటు ఆయన చేసిన ఆర్థిక అవకతవకలు ఆయనను చుట్టుముట్టాయి. అంతేకాకుండా సీఎస్ఐ చట్ట పరిధిని పూర్తిగా ఉల్లంఘించారు. ఒక ఉద్యోగిగా తన పరిధిలో తను ఉండకుండా తనను తాను ఒక మోనోపలిగా సార్వభౌమ సర్వాధికారిగా భావించుకున్నారు. క్యాంబెల్ హాస్పిటల్ అన్నది రాయలసీమ దయాసిస్ ఇన్‌స్ట్యూషన్ అన్నది మరచిపోయి తన స్వంత అడ్డాగా రాజకీయాలకు వేదికగా, ఆర్థిక నేరాలకు, ఆయన కుటుంబ ఆధిపత్యానికి క్యాంబెల్ హాస్పిటల్‌ను విపరీతంగా వాడుకుంటున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా కట్టడాలు నిర్మించడం..కొన్నింటిని పడగొట్టడం జరిగింది. ఈ ఆరోపణల మీదనే డా.అగిస్టీన్‌ను సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ఐతే ఆ సస్పెన్షన్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డా.అగస్టీన్ కోర్టు నుండి స్టే ఉత్వర్వులను పొందడం జరిగింది. ఐతే ఇక ఆయనను సస్పెండ్ చేయడం కాదు..ఆయన రాజీనామా చేయడమూ కాదు..ఆయన వాలంటరీ రిటయిర్మెంటు కాదు ..ఏకంగా ఆయనను మెడికల్ సూపర్నెంటు ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ సెంట్రల్‌బోర్డు కఠినమయిన తీర్మానం చేసింది. ఐతే డాక్టర్ అగస్టీన్ అత్యున్నత న్యాయస్థానంను ఆశ్రయించడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. కాగా సెంట్రల్ బోర్డులో ఆయనకు ఉద్వాసన పలుకుతూ తీర్మానం చేసినా ఇంతవరకు డా. అగస్టీన్‌కు అధికారికంగా ఉత్తర్వులుఅందకపోవడం వెనుక ఉన్న లోగుట్టు సెంట్రల్ బోర్డు అధికారులకే ఎరుక!

## చేసే నేత కార్మిక భవనానికి ఎమ్మెల్యే ఆనందరావు శంకుస్థాపన

# మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

**ఉప్పలగుప్తం (నవభూమి):** గ్రామవిలసవిల్లి గ్రామపంచాయతీ చేసే నేత కార్మికుల చిరకాల కోరిక అయిన చేసేసనేత సహకార సంఘం భవనానికి కూటమి నాయకులు తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షులు నాగిరెడ్డి సత్తిబాబు జనసేన అధ్యక్షులు అత్తిలి రాము చేసే నేత పెద్దలు కోరిక మేరకు అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో 10 లక్షలు మంజూరు చేయడం జరిగింది ఈ శంకుస్థాపనకి ఎమ్మెల్యే ఆనందరావు చేతులమీదుగా జరిగినది ఈ అభివృద్ధి కుటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిందని తెలుగుదేశం గ్రామవిలసవిల్లి కమిటీ అధ్యక్షులు నాగిరెడ్డి సత్తిబాబు జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు అత్తిలి రాము నీటి సంఘం అధ్యక్షులు బందారు సాయిబాబు సొసైటీ డైరెక్టర్ గోపికృష్ణ టిడిపి నాయకులు కాసిన సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఆనందరావు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి ఈ భవనానికి ఎటువంటి సంబంధం లేదని కొన్ని పత్రికలో మేమే చేసేమని చెప్పుకోవడం రాయించుకోవడం మంచి పద్ధతి కాదని సమాజానికి సేవ చేసే ప్రభుత్వం తెలుగుదేశం అని తెలుగుదేశానికి అండగా ఉండే విలసవిల్లి గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఆనందరావు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆయనకు అభినందనలుతెలిపారని టిడిపిజనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు నాగిరెడ్డి సత్తిబాబు, జనసేన అత్తిలి రాము ఎమ్మెల్యే ఆనందరావు, మెట్ల రమణబాబు, అల్లాడు సోంబాబు, దేశం శెట్టి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు అరిగెల నానాజీన నియోజవర్గవివిధ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు





## అద్దంకిలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**అడుసుమల్లి కిషోర్ బాబు**



**అద్దంకి, సెప్టెంబర్ 2 (నవభూమి):** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడుసుమల్లి కిషోర్ బాబు రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో వైయస్ రాజశేఖర రెడ్డి పాలన చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. నిరుపేదల కోసం ఆయన ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయిని గుర్తుచేశారు.కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కోరే సురేంద్రనాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నలగండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఆర్టీసీ బస్సుకి తృటిలో తప్పిన ప్రమాదం



**ఆత్మకూరు నవభూమి సెప్టెంబర్ 2:** నెల్లూరు జిల్లా ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సోమశిల సమీపం లో ప్రమాదానికి గురైంది.సోమశిల నెల్లూరు రహదారి, పై వెళుతున్న బస్సు సోమశిల సమీపంలోని ఆశ్రమం వద్ద గల బ్రిడ్జిపై ప్రమాదానికి గురైంది.సంవత్సరం క్రితం వచ్చిన వరదకు రంధ్రం పడడంతో బ్రిడ్జిపై రాకపోకులను నిలిపివేసి మలుపులో మట్టితో కూడిన తాత్కాలిక రహదారిని ఏర్పాటు చేసి రాకపోకలు కొనసాగిస్తున్నారు.. మలుపు వద్ద ఆత్మకూరు డిపో చెందిన బస్సు ఇరుక్కోవడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి.. ఒక సంవత్సరం నుండి బ్రిడ్జి మరమ్మత్తులు చేయించడంలో ఆర్ అండ్ బి అధికారుల పనితీరు పై సర్వత్రా ఆరోపణలు ఉన్నాయి.

## పుట్లూరు రైతు శ్రీనివాస్‌కి కూటమి ప్రభుత్వం సహాయం

**ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కును శ్రీనివాస్‌కి అందజేసిన ఎంపీ అంబికా**



**అనంతపురం సెప్టెంబర్ 02 నవభూమి:** అనంతపురం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పుట్లూరు గ్రామంనకు చెందిన తలారి శ్రీనివాసులు ఇతనికి గత మాసంలో 37 గొర్రెలను కుక్కలు దాడి చేసి చంపాయి.దాదాపు నాలుగు లక్షల రూపాయలు నష్టం జరిగినది. బాధితుడు చాలా పేదవాడు ఇతనికి ముగ్గురు ఆడపిల్లలు ఈయన కుటుంబ సభ్యులందరూ స్థానిక నాయకులతో కలిసి పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ని దృష్టికి తీసుకువచ్చి ఆర్థిక సహాయం చేయమని కోరారు.అందుకు ఎంపీ తక్షణ స్పందించి ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి లేఖ రాయడం జరిగినది. అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా తక్షణ స్పందించి బాధితుడికి 2 లక్షల 40 రూపాయలు చెక్కు మంజూరు చేయడం జరిగింది. ఇందుకు బాధిత కుటుంబ సభ్యులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేశారు. ముఖ్యమంత్రి, అనంతపురం పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అంబికా లక్ష్మీనారాయణ ఎంతో మంచి మనసుతో ముఖ్యమంత్రి వారికి తెలియజేసి మమ్మల్ని ఆర్థికంగా ఆదుకున్నారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. పుట్లూరు గ్రామ ప్రజలు ఎంపీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్ట్ ముసుగులో అక్రమాలు! విచారణ కోరుతున్న బాధితులు

**చీరాల, సెప్టెంబర్ 2 (నవభూమి):** బాపట్ల కలెక్టర్ కార్యాలయం వద్ద జర్నలిస్ట్ ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్న నాగార్జునరెడ్డిపై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు డిమాండ్ చేస్తున్నారు. పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన నరగళ్ళ హరీష్ మాట్లాడుతూ, నాగార్జున రెడ్డి తమపై తప్పుడు పిటిషన్లు వేసి డబ్బులు దండుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా సరైన విచారణ జరపకుండా అతని పిటిషన్లకు స్పందించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఇసుక దగ్గర నుండి రియల్ ఎస్టేట్ వరకు, చివరికి మహిళలను సైతం వదలకుండా వేధింపులకు పాల్పడుతున్నాడు. నాగార్జున చెరలో అనేక మంది చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని హరీష్ కలెక్టర్ వెంకట మురళికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అధికారులు చర్యలు తీసుకోకపోతే, ఈ సమస్యను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని హరీష్ హెచ్చరించారు. కలెక్టర్ నాగార్జున రెడ్డి ఆగడాల నుండి చీరాల ప్రజలను రక్షించాలని ఆయన కోరారు.



# డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

**నెల్లూరు,సెప్టెంబర్ 2,(నవభూమి)::**నెల్లూరు జిల్లా,అల్లూరులో కావలి జనసేన ఇంచార్జ్ అలహరి సుధాకర్ సూచనలతో అల్లూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కార్తీక్ శర్మ,ఆస్పటల్ డైరెక్టర్ కత్తుల విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అల్లూర గవర్నమెంట్ హాస్పటల్లో మంగళవారం రోజు ఘనంగా జరిగాయిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డికి జనసేన నేతలు,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు,కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు.అల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా హాస్పటల్ సిబ్బందికి చీరల పంపిణీ పంపిణీ చేసి,హాస్పటల్లో పేషెంట్లకు ఫ్రూట్స్,బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే పవనకళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ కలయికతో ఐదున్నర కోట్ల ఆంధ్రుల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ ప్రధాని కావాలి.. వైయస్ ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం

## వైయస్ 16వ వర్ధంతి సందర్భంగా ఘననివాళులు

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా




**ఒంగోలు , సెప్టెంబర్ 2 (నవభూమి)** అపర భగీరథుడు, జల యజ్ఞం ప్రదాత, సంక్షేమ, అభివృద్ధి ప్రదాత రాహుల్ గాంధీ ప్రధాని కావాలని తన చివరి శ్వాస వరకు పరి తపించిన స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆశయ సాధన కు కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా నేడు ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వై.యస్. చిత్రపటనికి పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు అలాగే చర్చి సెంటర్లోని వైయస్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ అహ్మద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు విరిగినేని వెంకట నరసయ్య, షేక్ రవోఫ్, జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రు గుంట సుబ్బారావు, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఉంగరాల శీను, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, జిల్లా సంస్థాగత ఎన్నికల కంట్రోల్ బోర్డ్ సభ్యులు కందుల కృష్ణ బాబు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి ఘనంగా..కైపు వెంకటకృష్ణారెడ్డి



**ఇడుపులపాయ, దర్శి, సెప్టెంబర్ 2 (నవభూమి):** మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.వైఎస్సార్ ఘాట్లో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సతీమణి వైఎస్ విజయమ్మ, రాజా రెడ్డి, అంజలి రెడ్డి, ప్రియ రెడ్డి తదితరులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికుల ఉద్యోగుల రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు హాజరై వైఎస్సార్ సేవలను స్మరించారు.

# ఆక్రమణలలో మాముడురు చిన్న చెరువు

**ఆత్మకూరు నవభూమి సెప్టెంబర్ 2:** నెల్లూరు జిల్లా చేజర్ల మండలం మాముడూరు గ్రామ చిన్నచెరువు ను అక్రమార్కులు ఆక్రమిస్తున్నారు. గత కొంతకాలంగా కొందరు వ్యక్తులు ఆక్రమణలకు



పాల్పడుతున్న అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ఇటీవల గత కొద్ది రోజులుగా చెరువు పరిధిలోని లోపలి భాగంలో ఉన్న ముళ్ళ చెట్లను తొలగిస్తూ హద్దులు ఏర్పాటు చేసుకొని పొలాలుగా మార్చుకొని కొందరు తమ స్వాధీనం చేసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. గ్రామానికి చెరువు అనుకొని ఉండడంతో అక్రమార్కుల కన్ను పడింది.దీంతో చెరువు లోపల విస్తీర్ణ తగ్గి 36 ఎకరాలు ఉన్న ఈ చిన్న చెరువు ప్రస్తుతం పది ఎకరాలు కూడా లేదని గ్రామస్తులు రైతులు అంటున్నారు..దీనివల్ల చెరువు నీటి నిల్వ సామర్థత తగ్గిపోతుందని రైతులు తెలుపుతున్నారు..సంబంధిత అధికారులకు విషయం తెలిసినా కూడా తమకు పట్టనట్లు వ్యవహరించడం సరికాదని చెరువు ఆక్రమాలకు గురి కాకుండా అధికారులు ఆక్రమణలను తొలగిస్తూ హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంచాయతీ అధికారులు చొరవ చూపి ఆక్రమణ లకు గురికాకుండా చూడాలని కోరుతున్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా..గిరిజనులకు బెడ్‌షీట్ల పంపిణీ

**పెద్దారవీడు,సెప్టెంబర్ 2 (నవభూమి):** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పెద్దారవీడు మండలం కుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిరిజనులకు బెడ్‌షీట్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాకనాటి పృథ్వీరాజ్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. అలాగే ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ చిన్నపాల్, మండల ఉపాధ్యక్షులు ఎం.సందీప్, నాయకులు వినయ్ కుమార్, నాగార్జున, సయ్యద్ ఖాజా మొహిద్దీన్, ఆవుల రాజు, పాపయ్య, అశోక్ తదితరులు పాల్గొని పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# జిల్లాలో ఎక్కడ కూడా బీడు భూములు ఉండకూడదు

- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి





**అనంతపురము,సెప్టెంబరు 02 నవభూమి:** స్వయం సహాయక సభ్యులు మరియు రైతు సంఘా సభ్యుల కు సుస్థిరమైన జీవనోపాధి,స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రైమరీ సెక్టార్ శాఖల అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ప్రోజెక్టు మేనేజర్ వి.లక్ష్మ నాయక్, పిడి డిఆర్డీఏ. శైలజ,జిల్లా వ్యవసాయ వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ,పశు సంవర్ధక శాఖ జెడి,ఉద్యాన శాఖల అధికారుల తో కలసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కన్వర్జెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులైన మహిళలు, రైతు సంఘా సభ్యులైన రైతుల కు సుస్థిరమైన జీవనోపాధి,స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రైమరీ సెక్టార్ శాఖల కు సంబంధించిన అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలు పరిచే సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన కలిగి ఉండి, పట్టణ ప్రాంతాల్లో నే కాకుండా మారు మూల గ్రామాలకు వెళ్లి ప్రభుత్వము అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించినపుడే జిల్లా యంత్రాగం పై ప్రజలలో నమ్మకం కలుగుతుందన్నారు. ఎక్కడ కూడా బీడు భూమి ఉండ కూడదని అందులో ఎదో ఒక రకమైన పంట ఉండేలా సంబంధత అధికారు లు చర్యలు తీసుకోవాలని సూచించారు. బీడు భూమి లో ఉద్యాన పంటలు పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ వంటివి ఉండాలే తప్ప బీడు భూమి వుండకుదన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న పథకాల పై మండలాల వారీగా,వివిధ రకాల ఉద్యాన పంటలు,డ్రిఫ్, పరిశ్రమల వంటి అంశాలపై విజయగాథలు తయారు చేసి మీడియా ద్వారా ప్రజలలోకి వెళ్ళితే దాని ద్వారా మిగిలి వారు కూడా పథకాలు ఉపయోగించుకుంటారని తెలిపారు. జిల్లా అధికారులు కేర్ స్టడీ చేయాలని తెలిపారు.రైతులు ఏయే పంటలు వేశారు, పంటలు వేయని భూములో ఉద్యాన పంటలు, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ఏర్పాటు చేసుకునేలా డీఆర్డీఏ, పశుసంవర్ధక శాఖ, సమన్వయం చేసుకొని, ప్రతి కుటుంబానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రోజెక్టు మేనేజర్ మాట్లాడుతూ వ్యవసాయం, ఉద్యాన,పశుసంవర్ధక,డి ఆర్ డి ఏ శాఖలు కొత్తగా ఎంపిక చేయబడిన గ్రామాలకు వార్షిక కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందన్నారు.అనంతపురం జిల్లాలో 577 గ్రామ పంచాయతీలను కలుపుకొని 210 ఎన్ ఎం ఎఫ్ క్లస్టర్లను ఏర్పాటు చేశారు మరియు రైతు సేవా కేంద్రాలను క్లస్టర్ ప్రధాన పరిగణనలోకి తీసుకోవడం జరిగిందన్నారు. డిఆర్డీఏ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి, జిల్లా పశుసంవర్ధక మరియు ఇతర సంబంధిత అధికారులు స్వయం సహాయక సంఘాల ద్వారా సమిష్టి బయో ఇన్‌పుట్ తయారీతో పాటు రబీలో ఎన్ ఎఫ్ పద్ధతులను పాటించేలా, 2025-2026 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి రైతులు మరియు భూమిలేని వ్యవసాయ కార్మిక కుటుంబాలతో స్వయం సహాయక బృందాల సమావేశాలు నిర్వహించి,ప్రకృతి వ్యవసాయం చేపట్టడానికి ఆసక్తి ఉన్న రైతుల నమోదు, ఎన్ ఎఫ్ మోడ్‌లోకి మారడానికి ఇష్టపడే వారి కోసం ఎఫ్ ప్రణాళికలను సిద్ధంచేయడంజరుగుతుందన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి

## శ్రీకారం చుట్టిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి:** "స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఇకపై ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత పారదర్శకం – మరింత పటిష్టం లబ్ధిదారునికి మాత్రం సునాయాసం – ఇంటి వద్దకే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ": దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడి దెందులూరు నియోజకవర్గ వ్యాప్తంగా 83695 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు – పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి స్మార్ట్ కార్డులు అందించి స్మార్ట్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ వ్యవస్థలను సైతం మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల అమలును పారదర్శకంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టిందని వాటిలో భాగంగానే రేషన్ కార్డు లబ్ధిదారుల కోసం పాత రేషన్ కార్డుల విధానాన్ని మార్చి వారికి క్యూఆర్ కోడ్ కలిగినటువంటి ప్రత్యేక స్మార్ట్ కార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత బలోపేతంగా, మరింత పటిష్టంగా, మరింత పారదర్శకంగా అమలు చేయడానికి సహకారం జరుగుతుందని, అదేవిధంగా ఈ కార్డు పైనున్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా కార్డు లబ్ధిదారులు యొక్క పూర్తి వివరాలు, అదేవిధంగా గతంలో నిత్యవసర సరుకులు ఏ రోజు ఎంత తీసుకున్నారు అనేటువంటి సమగ్ర వివరాలతో పాటు వారికి సంబంధించినటువంటి %జు% కేవైసి పూర్తి అయిందా లేదా అనే సమాచారం కూడా తెలుస్తుందని తెలిపారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని రేషన్ కార్డు లబ్ధిదారులైన 83,695 మందికి మంజూరైన రేషన్ స్మార్ట్ కార్డులను లబ్ధిదారుల ఇంటి వద్దకే అందించే విధంగా స్థానిక సచివాలయ సిబ్బందికి బాధ్యతలు కేటాయించడం జరిగిందని వారితోపాటు రేషన్ షాప్ డీలర్లు కూడా ఈ కార్యక్రమంలో భాగమై ప్రతి ఒక్కరు కూడా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఈ స్మార్ట్ కార్డులను అందించే విధంగా వారికి తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత. తూర్పు కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఉన్నారు

# పన్నులు సకాలంలో చెల్లించి..నగరాభివృద్ధికి సహకరించండి

- మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత
- కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు,సెప్టెంబర్ 2,(నవభూమి)::** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు పి.నారాయణ, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిల నేతృత్వంలో నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అనూహ్యమైన అభివృద్ధి పనుల నిర్వహణ కోసం అవసరమైన నిధులను పన్నుల ద్వారా మాత్రమే సమీకరించగలమని,ప్రజలందరూ తమకు సంబంధించిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములుగా సహకరించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆకాంక్షించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్ల నిర్మాణాలు,డ్రైన్ కాలువలు, డివైడర్ల ఏర్పాట్లు, మొక్కల పెంపకం,విద్యుత్ వీధి దీపాలు,స్వచ్ఛమైన తాగునీటి సరఫరా,పార్కుల నిర్వహణ తదితర ప్రజాప్రయోజన కార్యక్రమాలను నిర్వహిస్తూ,వాటి నిర్వహణ పనులను కార్పొరేషన్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా చేపడుతున్నామని తెలిపారు.ప్రజా ప్రయోజన కార్యక్రమాలు,నగరాభివృద్ధి పనులను నిరంతరం నిర్వహించేందుకు ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులను ప్రణాళిక బద్ధంగా వినియోగిస్తున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.కార్పొరేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పండుగలు, ఇతర సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కోట్ల రూపాయల మేరకు నిధులను వెచ్చించడంతో పాటుగా కార్పొరేషన్ కార్మికుల సేవలను కూడా అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు.నెల్లూరు నగర పాలక సంస్థ అభివృద్ధిని కాంక్షిస్తూ దుబారా ఖర్చులను తగ్గించుకునే విధానంలో నూతనంగా చేపట్టిన సంస్కరణలో భాగంగా నగరవ వ్యాప్తంగా జరిగే పండుగలు సాంస్కృతిక కార్యక్రమాలలో కార్పొరేషన్ నుంచి పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా అంశాలలో మాత్రమే ఇకనుంచి సేవలను అందించేలా నిశ్చయించుకున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మాడుగుల సెప్టెంబర్ 3 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశాఖ జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి రోబ్బా మహేష్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సంబంధించిన శాఖల ఉద్యోగులకు మరియు పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ముర్రు ముత్యాల నాయుడు హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన చేతులు మీదుగా ఉప ముఖ్యమంత్రి కి సంబంధించిన శాఖ ఉద్యోగులకు , అటవీ శాఖ అధికారులకు,స్థానిక పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం ఇచ్చి వారి వారి పోటో లను మోమెంటో గా అందజేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు పుట్టా గంగయ్య,వడ్డాది వరలక్ష్మి, దంగేటి సూర్య రావు, మాడుగుల కోపరేటివ్ అధ్యక్షులు కొట్నాల త్రినాథ్, కోడూరు కోపరేటివ్ అధ్యక్షులు పడాల చాణక్య, కోటపాడు కో ఆపరేటివ్ అధ్యక్షులు పిల్ల నాయుడు, వీరవిల్లి అగ్రహారం కోపరేటివ్ అధ్యక్షులు తలారి రమేష్, చీడికాడ మండల జనసేన సీనియర్ నాయకులు ముర్రేశ్వర రావు , దేవరపల్లి జనసేన మండల అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి,టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి మరువాడ ఈశ్వర రావు మరియు పట్టణానికి సంబంధించిన టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# కొవ్వలిలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :** మండలంలోని కొవ్వలి గ్రామంలో నూతనంగా ప్రభుత్వం అందించిన స్మార్ట్ రేషన్ కార్డులను టిడిపి నాయకులు అందజేశారు. కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు.భగాతి. చిన్నా రావు వైస్ ప్రెసిడెంట్. గోవాడ నాగరాజు సెక్రటరీ. బోడ. రాజకుమార్, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు వెలమటీ. అనిల్ కుమార్ , పార్టీ సీనియర్ నాయకులు గద్దె. అమరేశ్వరరావు , పార్టీ నాయకులు కసుకుర్తి. రామకృష్ణ వడ్లపట్ల. బాచి , పలువురు నాయకులు కలిసి రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ రెవెన్యూ అధికారి రామకృష్ణ పలువురు ఉన్నారు.

# ఎరువులు బ్లాక్‌లో అమ్మితే కఠిన చర్యలు..సీఐ మల్లికార్జున రావు



**మేదరమెట్ల, సెప్టెంబరు 2 (నవభూమి):** మేదరమెట్లలోని పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాలను మంగళవారం సీఐ మల్లికార్జునరావు, ఎస్సై సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలోని రిజిస్టర్లను పరిశీలించిన అధికారులు, రైతులకు ఎరువులు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని యజమానులకు సూచించారు.ఎరువులను బ్లాక్‌లో తరలించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ మల్లికార్జునరావు స్పష్టం చేశారు. ఎరువుల కొరత లేకుండా చూసే బాధ్యత పూర్తిగా వ్యాపారులదేనని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ మహమ్మద్ భాష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రిపాడు మండలంలోని చిన్నమాచనూరు పంచాయతీలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**మర్రిపాడు (నవభూమి)న్యూస్:** వైసీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ..వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు సమర్పించిన నాయకులు..వర్ధంతి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహణ...ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్లు రెడ్డి,మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు..పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పణ...స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పణ..వైఎస్ సంక్షేమ పాలనను గుర్తు చేసుకున్న నాయకులు..వైఎస్ చిత్తశుద్ధి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిందని నేతలు వ్యాఖ్యానం..వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం చేసి సేవా కార్యక్రమం చేపట్టిన వైసీపీ నాయకులు..ప్రజలతో కలసి సేవ చేసే మార్గంలో వైఎస్ చూపిన దారి లోనే ముందుకెళ్తామని నాయకుల ప్రతిజ్ఞ.

# జనసేన పార్టీ నెల్లూరు నగర కార్యాలయంలో అట్టహాసంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**నెల్లూరు,సెప్టెంబర్ 2,(నవభూమి)::**ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం అట్టహాసంగా జరిగాయి.ఉదయం నుంచి జనసేన నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా నగర పార్టీ కార్యాలయంలో కేట్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సుజయ్ బాబు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను వేడుకగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు.జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు సమస్యలు పరిష్కరించడమే కాకుండా సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువ కావాలనే పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకుంటున్నామని ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రిజినల్ కో-ఆర్డినేటర్ గుండ్లూరు నాగరత్నం,జిల్లా కార్యదర్శి షేక్ అలియా, నగర ప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్ బాబు,నగర కార్యదర్శి సుమంత్ ఆముదాల,డివిజన్ ఇంచార్జులు చిత్తూరు రాము , బత్తల శ్రీకాంత్,కనగలూరు సురేష్,శ్రీనివాసులు, శ్రీమంతుల కిషోర్,చుక్కల భీమయ్య,వావిళ్ళ బాలాజీ,గురవయ్య,సత్యేంద్ర,ఊటుకూరు శ్యామ్ , వీరమహిళలు హైమావతి,మల్లిక,ఇందిర,షేక్ అక్తర్,గంగిశెట్టి నరసింహ,హరీష్, శేషయ్య,హరి ,సుబ్బు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలతో ఘన నివాళి



**అనంతపురం సెప్టెంబర్ 02 నవభూమి:**మహానేత డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పార్టీ సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్సీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పేద మహిళలకు బట్టల పంపిణీ, రక్తదాన శిబిరం, వికలాంగులకు త్రిచక్ర వాహనాల పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "వైఎస్సార్ సేవా భావన ప్రతి ఒక్కరి హృదయంలో నిత్యం నిలిచిపోయింది. ఆయన చూపిన మార్గంలో పేదలకు సేవ చేయడం బాధ్యత అన్నారు. "వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడం గర్వకారణం" అన్నారు. పార్టీ నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగే విధంగా ప్రజా సేవలో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. "వైఎస్సార్ బ్రతికే ఉన్నారు ప్రజల గుండెల్లో, సేవల రూపంలో" అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో నడుస్తూ ప్రజల సేవలో నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

## గోపన్నపాలెం,గాలాయి గూడెంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :** జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నియోజవర్గ అధ్యక్షులు, గాలాయిగూడెం సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, కోపన పాలెం గ్రామం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు నాయకులు కార్యకర్తలు మధ్య అత్యంత వైభవంగా కనుల పండుగ జరిగింది. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, తెలుగు అధ్యక్షులు దొరేపల్లి రమేష్, పూజారి రాజశేఖర్, మద్దాల దయానంద రాజు, పూజారి దుర్గారావు, పూజారి రామచంద్రరావు ఠాగూర్, తోట రామకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## బాపట్ల ఎరువుల షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న పట్టణ సిఐ రాంబాబు, ఎస్ఐ విజయ్ కుమార్





**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలో మంగళవారం బాపట్ల జిల్లా ఎస్పీ తుషార దూడి మేరకు బాపట్ల పట్టణం సిఐ రాంబాబు ఆధ్వర్యంలో వారి సిబ్బందితో కలిసి బాపట్ల పట్టణంలో ఉన్న ఎరువుల షాపులను తనిఖీ చేసి యూరియా స్టాక్ ను సిఐ రాంబాబు పరిశీలించారు. అదేవిధంగా షాపుల యొక్క లైసెన్స్ ను ఈ ప్రెస్ మిషన్ లను సిఐ రాంబాబు పరిశీలించి నిబంధనలను అతిక్రమించకుండా షాపులు నిర్వహించుకోవాలని షాప్ యజమానులకు సిఐ రాంబాబు, ఎస్ఐ విజయ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

## పేద విద్యార్థుల కళ్లల్లో 'ఆనందం'

### డిగ్రీ కళాశాల సాధించిన అయితాబత్తుల



**ఉప్పలగుప్తం (నవభూమి):** అమలాపురం నియోజకవర్గ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో అధిక ఫీజు లతో నలిగిపోతున్న పేదల విద్యార్థులకు ఊరట లభించింది. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దశాబ్ద కాలంగా కంటున్న కలకు ప్రతి రూపం ఏర్పడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తూ కార్యదర్శి కోనా శశిధర్ ఉత్తర్వులు జారీ చేసారు. జి. ఒ ఎం ఎస్ 64 విడుదల చేశారు. అమలాపురానికి డిగ్రీ కళాశాల సాధించాలని ఎమ్మెల్యే ఆ నందరావు 2014 లో ప్రయత్నం చేశారు. ఆ తదుపరి మాజీ మంత్రి విశ్వరూప్ ఎటువంటి ప్రయత్నం చేయలేదు. 2024 లో ఎమ్మెల్యే అయిన నాటి నుంచి ఆనందరావు పట్టువదలను ప్రయత్నం చేశారు. మంత్రి లోకేష్ కు అమలాపురంలో ఉన్న పరిస్థితులు వివరించి డిగ్రీ కళాశాల సాధనలో ఎనలేని కృషి చేశారు. ఈ కళాశాలను పేరూరు హై స్కూల్ గ్రౌండ్ లో నిర్మించనున్నారు.

## సర్వీస్ రిక్వెస్టలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయండి

**నెల్లూరు,సెప్టెంబర్ 2,(నవభూమి)::**రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ ఐ.జి.ఆర్.ఎస్ అసెస్మెంట్ లను క్రమం తప్పకుండా పరిశీలించి ఆన్లైన్లోనే పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా అడ్మిన్ కార్యదర్శుల లాగిన్ లలో ఉన్న సర్వీస్ రిక్వెస్ట్ లను వేగవంతంగా క్లియర్ చేసి ప్రజలకు అందించాల్సిన పౌర సేవలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ సమయంలోనే మున్సిపల్ శాఖ రికార్డులలో స్థల యజమాని పేరు బదలాయింపు జరిగే నూతన విధానం అయిన ఆటోమ్యుటేషన్ పై వివిధ రకాల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,టి.పి.ఆర్.ఓ వాసుబాబు, రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కృష్ణ చైతన్య,రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు,సమద్,రెవెన్యూ సూపర్ ఇంటెండెంట్ చినబాబు,ఇన్స్పెక్టర్లు,సచివాలయం కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# బొప్పాయి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**అనంతపురం ,సెప్టెంబరు 02 నవభూమి:** కూడేరు మండలం కమ్మూరు గ్రామశివారులోఉన్నబొప్పాయి పంట తోటను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.ఐఏఎస్ ఉద్యాన శాఖ అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షంలోనే 8 ఎకరాలలో సాగు చేసిన బొప్పాయి పంట తోటను సందర్శించి బొప్పాయి మార్కెటింగ్ విషయాలతో పాటు పంట సాగు చేసిన రైతుల ప్రస్తుత ఆర్థిక వాస్తవ స్థితిగతుల గురించి రైతులతో జిల్లాకలెక్టర్అడిగితెలుసుకున్నారు. ముఖ్యంగా ఓబయ్య అనే రైతు సాగు చేసిన బొప్పాయి పంట ధర రేటు తక్కువగా ఉండడానికి కారణాలను తెలపాలన్నారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ అన్నిచోట్ల వర్షాల ప్రభావం అధికంగా ఉండడం వల్ల వ్యాపారులు బొప్పాయి కొనుగోలు చేయడం లేదని అలాగే ఉత్పత్తి కూడా ఎక్కువగా ఉన్న కారణంగా ఆశించిన మేరకు ధర రేటు లభించడం లేదని రైతు ఓబయ్య కలెక్టర్ కు తెలిపారు. సీజన్ సమయంలో ఢిల్లీ ఆగ్రా కలకత్తా బొంబాయి చెన్నై వరకు కూడా మార్కెటింగ్ సదుపాయాలు ఉండేవని ప్రస్తుతం వర్షాకాలంలో ఈ పంట రైతులు నష్టపోవాల్సి వస్తున్నదని రైతు ఓబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లాకలెక్టర్ స్పందిస్తూ బొప్పాయి పంట సాగుకు మంచి మార్కెట్ సౌకర్యం కల్పించేవిధంగాప్రత్యామ్నాయ చర్యలను ప్రణాళికాబద్ధంగా తీసుకుంటామని అన్ని విధాల ప్రభుత్వపరంగాఆదుకునే విధంగా తనవంతుగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఆ రైతుకుఆత్మవిశ్వాసం కల్పించి భరోసా ఇచ్చారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారులతో త్వరలో ఈ విషయమై సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకునే విధంగా నిర్ణయిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి, ఏపీ డి ధనుంజయ, మండల తాసిల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కుల్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నియామక ఉత్తర్వులను అందజేసిన జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ





**అనంతపురం సెప్టెంబర్ 02 నవభూమి:** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తూ అకాల మరణం చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, కారుణ్య నియామకాలు అందించడంలో భాగంగా, అర్హత కలిగిన తొమ్మిది (09) మందికి ఆఫీసు సబార్డినేట్ లుగా ఉద్యోగాలను కల్పిస్తూ, వారికి నియామక ఉతర్వులను ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని వారి ఛాంబర్ నందు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పాలక వర్గం, అధికార యంత్రాంగం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, ఈ క్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున కారుణ్య నియామకాలు, పదోన్నతులను కల్పిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.శివ శంకర్ , ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.వెంకట సుబ్బయ్య ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

### మాడుగులలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను

## ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్





**మాడుగుల సెప్టెంబర్ 2 నవభూమి:** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో 5 కోట్ల 29 లక్షల నా బార్డ్ నిధులతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి ఆధ్వర్యం లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా వసతి సమస్య తీరిందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ 30 పడకల సామాజిక ఆసుపత్రిని 100 పడకల మల్టి స్పెషల్ ఆసుపత్రి గా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఖాళీ గా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేస్తామని ఆయన చెప్పారు. వైద్యులు వృత్తి ధర్మాన్ని పాటించాలని , ప్రజలు వైద్యుల పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. పేద ప్రజల వైద్యానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని , వైద్య కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్,అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్,స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు,రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు,బీజేపీ నాయకులు పుట్టా గంగయ్య,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రతినిధులు లెక్కల కాశిబాబు,మండల ఛాయరాం,మాడుగుల ఎంపీపీ వెంకట రాజారాం,నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు,మండల టీడీపీ అధ్యక్షులు నందారపు సన్యాసి నాయుడు, మండల కార్యదర్శి పుప్పాల రమేష్,మండల జనసేన అధ్యక్షులు గట్టెడ్డి శివాజీ,బీజేపీ నాయకులు మండల వాసు, మండల సంతోషి సుబ్బలక్ష్మి కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### లెక్క లేనన్ని హృదయాల్లో

# చెరగని ముద్ర పవన్ కళ్యాణ్

- ఉమ్మడి జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు
- రాష్ట్ర అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ సహకారం మరువలేనిది
- బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్





**బాపట్ల - నవభూమి :** వెండితెరపై పవర్ స్టార్ రాజకీయాల్లో పీపుల్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బాపట్ల పట్టణంలో అంగరంగ వైభవంగా బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ నిర్వహించారు.. బాపట్ల పట్టణంలో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ అందరికీ సీట్లు పంచారు. అనంతరం బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఏరియా హాస్పిటల్ లో ప్రారంభించారు.. 55 మంది పైగా పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేశారని వారు తెలిపారు.... ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు మాట్లాడుతూబీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బాపట్ల పట్టణంలో జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని 55 మందికి పైగా రక్తదానం చేయటం చాలా సంతోషదాయకమని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.. విన్నకోట సురేష్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆ భగవంతుడు ఆయనకు ఆ శక్తినివ్వాలని ఆయన ఆకాంక్షించారు.. పవర్ స్టార్ జనసేన ని డిప్యూటీ సీఎం. ఇది పవన్ కళ్యాణ్ సాధించిన విజయాలు. ఈ ప్రయాణం వెనుక అకుంఠిత దీక్ష వీరోచిత పోరాటం ఆత్మవిశ్వాసం అనే ఆయుధాలు.. అందుకే పవన్ కళ్యాణ్ గుండెల్లో పెట్టుకొని కోట్లాదిమంది అభిమానులు ఉన్నారు.. అన్న చిరంజీవి చూపిన బాటలోనే (సినిమా) పవన్ ఎదుగుతూ. రాజకీయాల్లోనూ తనదైన విలక్షణతను చాటుకున్నారు. సెప్టెంబర్ 2 తన 54వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు నా చేత కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి రక్తాన శిబిరాన్ని ప్రారంభించిన విన్నకోట సురేష్ కు అభినందనలు తెలిపారు..అభిమానులు జనసైనికులు సినీ రాజకీయ ప్రముఖులు ఎందరో శుభాకాంక్షలు తెలియజేశారు...అడుగడుగునా సామాన్యుడి పక్షం అణువణువునా సామాజిక స్పృహ, మాటల్లో పదును చేతల్లో చేవ... జన సైన్యానికి ధైర్యం.. మాటలకు కట్టుబడే తత్వం రాజకీయాల్లో విలువలకు పట్టం.. స్పందించే హృదయం అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు కార్యకర్తలు ప్రజలు దీవెనలతో మీరు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఎన్నో విజయ శిఖరాలను అందుకోవాలని పాలనలో రాష్ట్ర అభివృద్ధిలో మీ సహకారం మరువలేనివని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన సైనికులు పవన్ కళ్యాణ్ వీర అభిమానులు, విన్నకోట సురేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దుత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

### రోగులకు మెరుగైన సేవలు అందించాలి



**ఆత్మకూరు నవభూమి సెప్టెంబర్ 2:**దుత్తలూరు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగి వస్తూ ఆసుపత్రిని తనిఖీ చేశారు. పరిసరాలను, గదులను పరిశీలించారు. పీహెచ్సీలో పరిశుభ్రత లేనందున సిబ్బందిని హెచ్చరించారు. పనితీరు మార్చుకోవాలని లేదంటే పలాయనం చెందాల్సి వస్తుందన్నారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అంది ంచాలన్నరూ .వైద్య పరికరాలు సరిగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో బీపీని చెకప్ చేయించుకున్నారు. సిబ్బంది తీరు మెరుగుపరచుకోవాలన్నారు. అనారోగ్యంతో వచ్చే వారిని గౌరవప్రదంగా గౌరవించి వారికి మంచి వైద్యం అందించి తగిన మందులు ఇచ్చి పంపించాలన్నారు. ప్రజా ఆరోగ్యం కోసం పనిచేయాలని తెలియజేశారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పమన్నారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల నాయకులు, వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొండలరావు పాలెంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**దెందులూరు సెప్టెంబర్ 2 నవభూమి :** జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన వేడుకలు పెదవేగి మండలం కొండలరావు పాలెం గ్రామంలో దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. జనసేన పార్టీ నాయకులతోపాటు టిడిపి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలడుగు నరసింహారావు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆదిశేషు లక్ష్మీ దంపతులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకులు వీర మహిళలు, కూటమి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జ్యోతి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తాం

### మంత్రి లోకేష్ హామీ



**కాశినాయన సెప్టెంబర్ 02 (నవభూమి):** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కడప జిల్లా పర్యటనలో క్యాంపు కార్యాలయంలో బద్వేల్ టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , బద్వేల్ ఇంచార్జి రితీష్ రెడ్డి , ఆధ్వర్యంలో కాశి నాయన మండల నాయకులు బసిరెడ్డి రవీంద్రరెడ్డి ( హెూండా) , బాలయపల్లె టిడిపి నాయకులు కృష్ణ రెడ్డి , ఆకుల నారాయణ పల్లె , టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి , పలువు టిడిపి నాయకులు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో భేటీ అయ్యారు. జ్యోతి క్షేత్రానికి ఉన్న ఆటంకాలను తొలగించి జ్యోతి క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని విన్నపం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలతో మాట్లాడి జ్యోతి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు టిడిపి నాయకులు తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డికి ఘననివాళి

**మాడుగుల సెప్టెంబర్ నవభూమి:** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడుకలు వైసిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ పొలిమేర విజయ లక్ష్మి,గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి,ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు,మాజీ ఎంపీపీ పెదబాబు, మాజీ ఉప సర్పంచ్,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జనహృదయనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి



**బాపట్ల – నవభూమి :** మంగళవారం బాపట్ల అభివృద్ధి ప్రదాత..మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా బాపట్లలోని 11వ వార్డు డిపో దగ్గర ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య విలేకరులతో మాట్లాడుతూ మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ , ఫీజు రియంబర్స్ మెంట్ ఇంకా ఎన్నో పథకాలు అమలు చేసి వైయస్ఆర్ చనిపోయినా కూడా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు అని కొనియాడారు. మరి అలాగే తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజా నాయకుడు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ పార్టీలకు అతీతంగా గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రజలవద్దనే పరిపాలన చేసి అనేక పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజవర్గ వైయస్ఆర్సీపీ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు , 11 వార్డు వైసీపీ వైస్ ప్రెసిడెంట్ మన్నెం పాపారావు, వార్డు జనరల్ సెక్రెటరీ రేటా పాల్, 11వ వార్డు వైసిపి నాయకులు మిక్కిలి ప్రసాద్ రావు, యారం శేఖర్ బాబు, జిలకర్ర ఉమా చంద్ర, ప్రకాష్ , పసుపులేటి శ్యామ్యూల్ పాల్గొన్నారు.

## బి దొడ్డవరం నదిలో వృద్ధుడు గల్లంతు

**అమలాపురం.సెప్టెంబర్2. నవభూమి:** అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం బి దొడ్డవరం గ్రామానికి చెందిన వృద్ధుడు రమణ సాయిబాబు( 78) మంగళవారం గోదావరి నదిలో గల్లంతయ్యాడు ఒలుపు కార్మికుడైన సాయిబాబా బహిర్భూమికి వెళ్లి గోదావరిలో కొట్టుకుపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు సాయిబాబు కుమారుడు పల్లంరాజు రెవెన్యూ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు బోట్లలో రెవెన్యూ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు.

## మాడుగుల డిగ్రీ కళాశాల నిర్మాణానికి సిఎం రమేష్ శంకుస్థాపన

### ఆరు నెలల్లో భవన నిర్మాణ పనులు పూర్తి



**మాడుగుల సెప్టెంబర్ 2 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక పార్థసారథి స్వామి వారి ఆలయ సమీపం లో సోమవారం సాయంత్రం డిగ్రీ కళాశాల నిర్మాణానికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ శంకుస్థాపన చేశారు.ఎంపీ రమేష్ నిధుల నుంచి కోటి రూపాయలు,జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ నిధుల నుంచి 10 లక్షల రూపాయల తో డిగ్రీ కళాశాల నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు 6 నెలల్లో పూర్తవుతాయని చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్,ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,మాడుగుల మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పల రాజు,రాష్ట్ర హౌసింగ్ బోర్డు ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు, పెద్దేరు జలాశయ ఛైర్మన్ అద్దేపల్లి జగ్గారావు,కూటమి నాయకులు కార్యకర్తలు, పత్రిక విలేకర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో వైభవంగా గణేష్ నిమజ్జనం



**ఆత్మకూరు నవభూమి సెప్టెంబర్ 2:** ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని ఏఎస్పేట మండల కేంద్రంలో ఏడవ రోజున గణేష్ నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌడమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వినాయక విగ్రహాన్ని ఏడు రోజులపాటు పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామోత్సవం నిర్వహించారు. లడ్డు వేలంపాట నిర్వహించగా 55 వేలకు పాట పాడి బత్తూరు బ్రదర్స్ పాట దక్కించుకున్నారు.దాతల ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు.

## ఘనంగాడిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**బాపట్ల – నవభూమి :** బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో




చిలురోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయం లో మన జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ వేడుకలో పిట్ల వానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు , బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, దమ్మనవారిపాలెం సర్పంచ్ గుర్రపు శాల జగ్గయ్య, మనలి చైతన్య, షేక్ కరీముల్లా, సత్యనారాయణ మాస్టారు, ఇక్కుర్తి చక్రపాణి, గంట నాగమల్లేశ్వరరావు, గజ్జ వెంకటేష్, సయ్యద్ అన్సారి, సాయి మురళి, జిడుగు రాజేష్, కె ఆర్ కె నాయుడు, కామిశెట్టి సాయి, చల్లపల్లి ఏసోబు, క్రీస్తు బాబు, శీలం కృష్ణారెడ్డి, ఇమ్ముడాబత్తుని సుధాకర్ నాయుడు, కాటూరి రత్నకుమార్, నామన శ్యామ్, గండూరి మోహన్, వీర మహిళలు ఊసా మాధవి, అకిశెట్టి నాగమల్లేశ్వరి, మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలో నామన

**బాపట్ల – నవభూమి :** బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామంలో వీరమహిళలు నిర్వహించిన జనసేన పార్టీ అధినేత ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు వీర మహిళల పిలుపుమేరకు ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పే రాజ్యలక్ష్మి, సిహెచ్ లక్ష్మీ నాంచారమ్మ, ఆర్ పద్మ, సిహెచ్ లక్ష్మి, ఏ నాగమణి, ఏ ప్రభ, ఏ రాణి, టి హనుమాయమ్మ, ఏ సుబ్బమ్మ, ఏ లక్ష్మి, ఏ వెంకటేశ్వరమ్మ, ఎస్ మహాలక్ష్మి అమ్మ, ఎస్ సత్యనారాయణ, ఎస్ సురేంద్ర, ఎస్ సాయి,,మనలి చైతన్య, నామన శ్యామ్, గండూరి మోహన్ మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.



### ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి



**బాపట్ల – నవభూమి :** ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులను ముఖ్య ప్రణాళిక అధికారికి పంపాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, కె డబ్ల్యూ డి కెనాల్స్, లిఫ్ట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్, రూరల్ వాటర్ సప్లై, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఎంపీ ల్యాడ్స్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపీ ల్యాడ్స్ ద్వారా మంజూరైన పనులను పూర్తి చేయకపోవుటకు గల కారణాలపై ఆయన సంబంధిత అధికారులను ఆరా తీశారు. పనులు మంజూరైన తర్వాత 45 రోజుల్లో పనులు మొదలుపెట్టి సంవత్సరంలోపు పూర్తి చేయాలన్నారు. కొన్ని శాఖలలో పనులు మంజూరై ఇప్పటివరకు ప్రారంభించని వాటి పై ఆయన అధికారులను ఆరా తీశారు. పనులు ప్రారంభం కానీ వాటిని రద్దు చేయుటకు ప్రతిపాదన పంపాలని ఆయన అన్నారు. 2023 సంవత్సరం నుండి పనుల మంజూరు, నగదు బదలాయింపులు అన్ని ఆన్లైన్ ద్వారా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో బ్యాంకుల్లో ఉన్నటువంటి అకౌంట్లను రద్దుచేసి వాటిలో ఉన్న మిగులు మొత్తాలను ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే అకౌంట్ కు బదలాయించాలని ఆయన తెలిపారు. మంజూరైన పనులను సంవత్సరంలోపు పూర్తి చేయాలని, అట్లు పూర్తి కాని పనులు ఆయా పార్లమెంటు సభ్యుల కాలపరిమితి పూర్తయిన తర్వాత 21 నెలలోపు పూర్తి చేయాలన్నారు. నిర్దిష్ట కాలంలోపు పనులు పూర్తికాని ఎడల మిగిలిన పనులను పూర్తి చేయుటకు నగదును ఏజెన్సీలు భరించాలని ఆయన తెలిపారు. మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి సంబంధిత బిల్లును ముఖ్య ప్రణాళిక అధికారికి పంపాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి షోలేం రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, పంచాయతీరాజ్ ఎస్సీ రాజన్ బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఇంజనీరింగ్ శాఖల ఏఈలు, డి ఇ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రయోజనాలకు సహకరించాలి



**అనంతపురం ,సెప్టెంబర్ 2 నవభూమి:** జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ప్రజా ప్రయోజ నాలకుసంబంధించినపనులకు అన్నివర్గాల ప్రజలుతగినంతగా సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.ఐఏఎస్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ లో ఉన్న మినీ మీటింగ్ హాల్ లో తాడిపత్రి ప్రాంతానికి చెందిన పలువురురైతులతోకలిసిప్రత్యేక సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో జరుగుతున్న ప్రజాహిత అభివృద్ధి పనులకు సంబంధించి రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం తాడిపత్రి మండలం గన్నెవారిపల్లి గ్రామంలో రైల్వే లెవెల్ క్రాసింగ్ నెం.159 పై ఉపరి వంతెన( ఫ్లై ఓవర్) బ్రిడ్జి నిర్మాణం పనులు జరగనున్న నేపథ్యంలో ప్రైవేటుభూములు కొనుగోలుఅవసరంఉన్నందున భూ సేకరణకు సంబంధించి ఆభూమి యజమానులు అయిన రైతులు పరిహారం చెల్లింపు విషయంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ప్రస్తుతం 3.79 ఎకరముల పట్టా భూమి భూసేకరణ చేయు నిమిత్తం ప్రభుత్వ నిబంధన ల మేరకు చట్టపరంగా న్యాయం చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిపై భూమి యజమానులు స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు భూములు ఇస్తామని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒప్పుకున్నారు.అనంతరం వ్యవసాయ భూమి కేటగిరీ కి చెందిన 2.21 ఎకరముల భూములకు గాను 1 ఎకరాకు రూ. 38 లక్షలు గా సమావేశంలో పరిహారాన్ని నిర్ణయించి తీర్మానించారు.అలాగే తాడిపత్రి పుట్లూరు మరియు ఎల్లనూరు మండలాల్లోని 15 గ్రామాలలో అదానీ రెన్యూవబుల్ ఎనర్జీ ద్వారా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్మిషన్ల టవర్ల నిర్మాణం కొరకు సంబంధించి ఆయా గ్రామాల రైతులతో కూడా పరిహారం చెల్లింపు విషయమై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా త్వరలో ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి నివేదికలతో మరొకసారి సమావేశం ఏర్పాటు చేస్తామని రైతులకు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, అనంతపురం డివిజనల్ అధికారి కేశవ నాయుడు, తాడిపత్రి తాసిల్దార్ సోమశేఖర్, భూ సేకరణ విభాగం తాసిల్దారు రియాజ్,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి చెరువును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్





**బాపట్ల – నవభూమి :** మంగళవారం ఉదయం బాపట్ల పట్టణ పరిధిలో మూర్తి రక్షణ నగర్ త్రాగునీటి చెరువును పరిశీలించిన మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి . బాపట్ల పట్టణంలోని మూర్తిరక్షణ నగర్ వద్ద గల త్రాగు నీటి చెరువును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ్ రెడ్డి మంచినీటి చెరువు దగ్గర పంపింగ్ జరుగుతున్న విధానాన్ని గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే మోటార్ల పనితీరును పరిశీలించారు. త్రాగునీటి శుద్ధి కర్మాగారాన్ని పరిశీలించారు.అక్కడి సిబ్బంది తో మాట్లాడుతూ ఫిల్డర్ బెడ్ల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని, నీటిపరీక్షలను నిర్వహించిన తరువాతే పట్టణానికి నీటి సరఫరా చేయాలని సూచించారు.పట్టణ పారిశుద్యం గురించి శానిటరీ ఇన్స్పెక్టర్ లతో మాట్లాడారు.డ్రైనేజీ పూడికలను ఎప్పటికప్పుడు చేయాలని సూచించారు, అలాగే దోమలు నివారణకు ప్రతిరోజు వార్డులలో ఫాగ్గింగ్ చేయాలన్నారు. ప్రధాన రోడ్లలో ఎక్కడ కూడాను చెత్త నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.పట్టణ పారిశు ధ్యం విషయంలో అలసత్వం వద్దన్నారు.అనంతరం సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన అక్కడికి వచ్చిన వారిని అడిగి ఆహార పదార్ధాల నాణ్యతను గురించి అడిగారు.క్యాంటీన్ సిబ్బంది తో మాట్లాడుతూ క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచి, స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.

### ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే

# కఠిన చర్యలు తీసుకుంటాం

◆ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలి:జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల – నవభూమి :** ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగుమందుల దుకాణాలు, వాటికి అనుబంధంగా ఉన్న గోదాములను జిల్లా పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవలి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు తమ స్వలాభం కోసం కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేయవచ్చన్న అనుమానంతో, ముందస్తు చర్యలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో ఎరువులు, పురుగుమందుల కొనుగోలు, విక్రయాల వివరాలు, లైసెన్స్ సంబంధించిన పత్రాలు, బిల్లులు మరియు స్టాక్ రిజిస్టర్లను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. అవసరమైనంత స్టాక్ ఉన్నప్పటికీ రైతులకు ఎరువులు సరఫరా చేయకుండా గోదాముల్లో నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరూ ఎరువుల కృత్రిమ కొరత సృష్టించరాదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలన్నారు. స్టాక్ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, స్టాక్ రిజిస్టర్ ప్రకారమే గోదాములు/దుకాణాల్లో ఎరువులు ఉండాలన్నారు. అలాగే, స్టాక్ వివరాలను రైతులకు అర్థమయ్యే రీతిలో నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.







## కె ఆర్ కె నాయుడు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**బాపట్ల – నవభూమి :** బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణంలోని 14వ వార్డు కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీ వద్ద కె ఆర్ కె నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు జన సైనికులు పిలుపుమేరకు జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మన జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ వేడుకలో పిట్ల వానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు, బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, దమ్మనవారిపాలెం సర్పంచ్ గుర్రపు శాల జగ్గయ్య, మనలి చైతన్య, షేక్ కరీముల్లా, సత్యనారాయణ మాస్టారు, ఇక్కుర్తి చక్రపాణి, గంట నాగమల్లేశ్వరరావు, గజ్జ వెంకటేష్, సయ్యద్ అన్సారి, సాయి మురళి, జిడుగు రాజేష్, కె ఆర్ కె నాయుడు, కామిశెట్టి సాయి, చల్లపల్లి ఏసోబు, క్రీస్తు బాబు, శీలం కృష్ణారెడ్డి, ఇమ్ముడాబత్తుని సుధాకర్ నాయుడు, కాటూరి రత్నకుమార్, నామన శ్యామ్, గండూరి మోహన్, వీర మహిళలు ఊసా మాధవి, అకిశెట్టి నాగమల్లేశ్వరి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘననివాళి



**బాపట్ల–నవభూమి:** బాపట్ల నియోజకవర్గం, పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని వైయస్సార్ ఐలాండ్ సెంటర్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పాలనకు మానవీయతను జోడించిన పెద్దాయన ప్రజల సంక్షేమం కోసం చివర శ్వాస వరకు పనిచేసిన మహనీయుడు రాజకీయ నాయకుడిలా కాకుండా రాముడిలా పాలించిన దేవుడు తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసి రాజకీయాలలో విశ్వసనీయతకి విలువలు అద్ది రాజసానికి బాటలు వేసిన పెద్దాయన మరపురాని మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి తదుపరి ఎం పి డి ఓ కార్యాలయము, జి. ఎన్ పాలెం,పరిశ వారిపాలెం,దేగల వారిపాలెం గ్రామాలలో ఉన్న వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి తదనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో బాలింతలకు , రోగులకు పండ్లు పంపిణీ చేసి ఆ మహనీయుని స్మరించుకొనటమైనది ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్,దేగల రవి రెడ్డి,అలవల అశోక్ రెడ్డి,దోమ శ్రీనివాసు రెడ్డి,పులుగు సుబ్బారెడ్డి, కుంచల కిరణ్ కుమార్ రెడ్డి, అభిరామ్ రెడ్డి,గోవతోటి అజయ్,పరిశుద్ధ రావు, పులుగు గోపిరెడ్డి,పులి నాగేశ్వరరావు,కుంచల రాజశేఖర్ రెడ్డి పేరం వెంకటేశ్వర్ల రెడ్డి , గాదె యువసేన పాల్గొన్నారు.

## వెంకటరమణ వరప్రసాదరావు సన్మానించిన జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

**బాపట్ల – నవభూమి :** విధి నిర్వహణలో కె వెంకటరమణ వరప్రసాదరావు బాధ్యతగా వ్యవహరించారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్ లోని భూ సేకరణ విభాగం పర్యవేక్షకులుగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన వరప్రసాదరావు సన్మాన సభ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అనంతరం వరప్రసాదరావు, ఆయన సతీమణి కృష్ణకుమారి లను కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగంలో 43 సంవత్సరాలు మంచి సేవలు అందించి, మంచి వ్యక్తిత్వంతో ప్రసాదరావు మంచి పేరు తెచ్చుకున్నారని కలెక్టర్ చెప్పారు. ఉద్యోగంలో ఉద్యోగ విరమణ సహజమైనని, మానవతా విలువలతో బాధ్యతగా పనిచేయడం ముఖ్యం అన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలో మంచి సేవలందించారన్నారు. కుటుంబానికి అధిక ప్రాధాన్యతనిచ్చారని వివరించారు. విశ్రాంత జీవితం ఆనందంగా గడపాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో వరప్రసాదరావు తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ చెప్పారు. రెవిన్యూలో సుదీర్ఘకాలం తన సేవలందించారన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



